RNI NO .TGTEL/25/A4366

ఘనపూర్ లో 18కి 18వార్డులు కాంగ్రెస్ గెలవబోతుంది



3 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :64 ఆదివారం 08 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

# ముంబై మేయర్ పీఠం పై వీడిన సస్పెన్షన్

## బీజేపీ, శివసేన అభ్యర్థులు ఖరారు!

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): భారత దేశ ఆర్థిక రాజధాని అయిన ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుండి మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు తెర దించుతూ, బీజేపీ, శివసేన అభ్యర్థులు మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాల కోసం నామినేషన్ వేశారు. శనివారం బీజేపీ కార్పొరేటర్ల కీలక సమావేశం అనంతరం, మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత రీతూ తావ్డే పేరును ప్రకటించారు. అదేవిధంగా, డిప్యూటీ మేయర్ పదవికి ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నుంచి సంజయ్ శంకర్ ఘాడీ నామినేషన్ దాఖలు చేశారు. సుమారు 40 ఏళ్ల తర్వాత బీజేపీకి చెందిన నాయకురాలు మేయర్ కుర్చీలో కూర్చోబోతుండటం ఇక్కడ విశేషం.

హోరాహోరీగా సాగిన ఎన్నికల ఫలితాలు

ముంబై మహానగర కార్పొరేషన్ ఎన్నికలు 227 స్థానాలకు జనవరి 15న ఎన్నికలు జరగ్గా.. ఓట్ల లెక్కింపు జనవరి 16న జరిగింది. ఈ ఓట్ల లెక్కింపులో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'రిసార్ట్ పాలిటిక్స్' మొదలయ్యాయి. ఈ పలితాల్లో




బీజేపీ 89 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, దాని మిత్రపక్షం శివసేన (షిండే వర్గం) 29 స్థానాలను దక్కించుకుంది. ఈ కూటమికి మొత్తం 118 స్థానాల మద్దతు ఉండటంతో మేయర్ ఎన్నిక సులభతరమైంది. మరోవైపు, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 65 స్థానాలతో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, అధికారాన్ని నిలబెట్టుకోవడంలో వెనుకంజలో పడింది. ఈ ఫలితాలతో మూడు దశాబ్దాల తర్వాత ఠాక్రే కుటుంబం బీఎంసీపై పట్టు కోల్పోవడం గమనార్హం.

## మ్యాన్ హోల్ మూతల చోరీపై సీఎం సీరియస్.. ఆర్థిక సంక్షోభమే కారణమా?




2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం డ్రైనేజీ (మ్యాన్‌హోల్) మూతల దొంగతనాలను అరికట్టేందుకు అత్యంత కఠినమైన చట్టాన్ని తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి మరియం నవాజ్ ఈ కొత్త నిబంధనలను ప్రకటిస్తూ, నిందితులకు భారీ జరిమానాలతో పాటు సుదీర్ఘ కాలం జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఇటీవల లాహోర్‌లోని భాటీ గేట్ సమీపంలో జరిగిన ఒక విషాద ఘటన ఈ చట్టానికి ప్రధాన కారణమైంది. దాతా దర్బార్ వద్ద బహిరంగ డ్రైనేజీలో పడి ఓ మహిళ, ఆమె 10 నెలల పసికందు మృతి చెందారు.

# రేవంత్ 'పంచనగరి' విజన్

## ఉత్తర తెలంగాణకు మెగా సిటీ కారిడార్





- హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయ అభివృద్ధి మోడల్
- వరంగల్-కరీంనగర్-హుజూరాబాద్ సిటీ బెల్ట్
- మెగా కారిడార్‌గా 'పెంటాసిటీ' మాస్టర్ ప్లాన్
- ఓఆర్ఆర్ లు, ఫాస్ట్ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ
- ఐటీ హబ్‌లు, ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- బయో వేస్ట్ పవర్ ప్లాంట్లు, గ్రీన్ ఎనర్జీ
- మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు

**న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్)**

తెలంగాణలో అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. ఇది కాదనలేని సత్యం. తెలంగాణ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ జరగాలంటే నగరాలను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరాలుగా వరంగల్, కరీంనగర్ పట్టణాలు నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సరికొత్త, వినూత్నమైన విజన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో హైదరాబాద్ రూపురేఖలను మారుస్తున్న ప్రభుత్వం.. తాజాగా వరంగల్ ట్రై సిటీలు- హుజూర్‌నగర్, కరీంనగర్ నగరాలను కలిపి 'పంచనగరి'గా తీర్చిదిద్దే బృహత్తర సంకల్పం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ చేసిన ప్రకటన ఉత్తర తెలంగాణ భవిష్యత్తును మార్చే ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తోంది.

మిగతా 2 లో

## చర్లపల్లి తల్లీపిల్లల సూసైడ్ కేసు.. ఎట్టకేలకు వీడిన మిస్టరీ!



2 లో

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయారెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మిస్టరీ వీడినట్లుగా తెలుస్తోంది. డిప్రెషన్ తోనే ఆమె చనిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చారు. అయితే ఆమె డిప్రెషన్‌కు కారణాలపై కేసులో మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నట్లుగా తెలుస్తోంది.

## బొగ్గు గనిలో భారీ పేలుడు.. 25 కు చేరిన మృతుల సంఖ్య



2 లో


న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): ఫిబ్రవరి 5న మేఘాలయలోని ఈస్ట్ జైంతియా హిల్స్ జిల్లాలో జరిగిన బొగ్గు గని ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. థాంగ్స్కు ప్రాంతంలోని ఒక అక్రమ 'ర్యాట్ హోల్' బొగ్గు గని లో డైనమైట్ పేలుడు సంభవించడంతో పదుల సంఖ్యలో కార్మికులు మైన్ లోపల చిక్కుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు.

## హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. 13 మంది విద్యార్థినులకు అస్వస్థత



2 లో

## అనుమానంతో భార్యను ముక్కలు ముక్కలుగా నరికిన భర్త




2 లో

## కేకే కుమారుడికి బెదిరింపులు.. బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు



2 లో

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 39 ప్రయాణికులు సేఫ్



2 లో

## వందే భారత్ రైళ్లకు బాంబు బెదిరింపు.. హైదరాబాద్ జిహాదీ ముఠా కుట్ర?




2 లో

## ఎస్బీఐ వినియోగదారులకు పిడుగులాంటి వార్త.. ఇక నుంచి ఛార్జీల మోతే!




2 లో

## సోనియా గాంధీ ఓటరు నమోదు వివాదంలో కీలక మలుపు




2 లో

# దేశ రాజకీయాల్లో సెన్సేషన్... ఫోర్జరీ కేసులో ఎంపీ అరెస్ట్

ఈ ఫలితాలతో మూడు దశాబ్దాల తర్వాత ఠాక్రే కుటుంబం బీఎంసీపై పట్టు కోల్పోవడం గమనార్హం.దేశ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీహార్‌లోని పూర్ణియా నియోజకవర్గ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ ను శనివారం తెల్లవారుజామున పాట్నా పోలీసులు అరెస్ట్ చేశారు. 1995 నాటి ఫోర్జరీ కేసులో ఆయన కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నేపథ్యంలో ఆయన అరెస్ట్ అనివార్యమైంది. రాత్రి సుమారు 50 మంది పోలీసులు పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు పాట్నాలోని మండిరి ప్రాంతంలో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులకు, మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది.

నేను కోర్టును గౌరవిస్తా.. పప్పు యాదవ్



2 లో

అరెస్ట్ సమయంలో పప్పు యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని, సాదాసీదా దుస్తుల్లో వచ్చిన ఓ అధికారి వద్ద ఆయుధం ఉందని ఆయన ఆరోపించారు. తాను కోర్టును గౌరవిస్తానని, ఉదయం 11 గంటలకు తానే స్వయంగా హాజరవుతానని పోలీసులతో వాదించారు. చివరకు అర్ధరాత్రి దాటాక పోలీసులు పప్పు యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# హైదరాబాద్ నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): హైదరాబాద్ నడిబొడ్డున నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రెడ్ హిల్స్‌లోని తెలంగాణలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇవాళ ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా దట్టంగా పొగలు రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.




2 లో

ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరు సిబ్బంది భవనంలో ఉండగా.. వారిలో ఒకరు గాయపడినట్లు తెలిసిందే. వెంటనే క్షతగాత్రుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మరొకరు సురక్షింతగా బయటపట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లిస్తున్నారు. ఈ ప్రయోగశాల నాంపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉంది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్.. 13 మంది విద్యార్థినులకు అస్వస్థత

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): ఫుడ్ పాయిజన్ అయి 13 మంది విద్యార్థినిలు అస్వస్థకు గురైన ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో భోజనం చేసిన కొద్దిసేపటికే 13 మంది విద్యార్థినిలు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్ సిబ్బంది వారిని వెంటనే చికిత్స నిమిత్తం బెల్లంపల్లి పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో సాయంత్రం భోజనంలో పప్పుతో పాటు మిల్ మేకర్ కర్రీ పెట్టినట్లు విద్యార్థులు తెలిపారు. భోజనం చేసిన గంట తర్వాత వాంతులు, విరేచనాలు చేసుకున్నట్లు తెలిపారు.

మిల్ మేకర్ కర్రీలో కొన్ని పురుగులు కనిపించినట్లు విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడప్పుడు భోజనం బాగానే ఉన్నప్పటికీ పురుగులు రావడం జరిగిందన్నారు. హాస్టల్ లో ఇప్పటికి భోజనంలో పురుగులు కనిపించడం మూడోసారి అని విద్యార్థినిలు భయం గుప్పిట్లో విషయాన్ని చెప్పుకొస్తున్నారు. విద్యార్థినిలు అస్వస్థకు గురైన విషయం బయటికి తెలియడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ ఘటనపై శనివారం ఉదయం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం. వినోద్, సబ్ కలెక్టర్ మనోజ్ హాస్టల్ లో పరిస్థితి పై సమీక్షించారు. విద్యార్థినిల పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలియజేశారు. ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విచారణ జరిపిస్తామని అన్నారు. వసతి గృహం వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అనుమానంతో భార్యను ముక్కలు ముక్కలుగా నరికిన భర్త

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): జగిత్యాల జిల్లాలోని లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున దారుణమైన హత్య జరిగింది. భార్య పై అనుమానంతో కట్టుకున్న భర్తే ఆమె పాలిట కాలయముడయ్యాడు. మల్లయ్య కిరాతకుడిగా మారాడు. అత్యంత పాశవికంగా ఆమె గొంతు కోసి, గొడ్డలితో నరికి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. పోలీసుల స్థానికుల కథనం మేరకు.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆధార వేణి మల్లయ్య- సత్తవ్వ దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ అక్కడే ఉన్నాడు. కూతురు ఇంటి వద్దే ఉంటుంది. మరోసారి భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అదును చూసి హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న భర్త, శనివారం తెల్లవారుజామున ఆమె నిద్రలో ఉండగా ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. కోపంతో ఊగిపోతూ గొడ్డలితో ఆమెపై పలుమార్లు దాడి చేశాడు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యకు సంబంధించి పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 39 ప్రయాణికులు సేఫ్

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ఇవాళ తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. 39 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు మంటల్లో పూర్తిగా కాలిబూడిదైంది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులందరూ ప్రాణాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


అయితే, హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కంచికచర్ల మండల పరిధిలోని కేసర టోల్‌గేట్ సమీపంలోకి చేరుకుంది. ఈ క్రమంలోనే బస్సు వెనుక భాగంలోని ఇంజిన్ నుంచి ఒక్కసారిగా పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి, ప్రయాణికులను తక్షణమే కిందకు దిగిపోవాలని కేకలు వేశారు. దీంతో ప్రయాణికులందరూ దిగిన కొద్ది నిమిషాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించి పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు స్పాట్ చేరకున్నారు. ఫైర్ ఇంజన్ల సాయంతో మొదట మంటలను అదుపు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## వందే భారత్ రైళ్లకు బాంబు బెదిరింపు.. హైదరాబాద్ జిహాదీ ముఠా కుట్ర?

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): దేశంలో అత్యంత వేగంగా దూసుకెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను లక్ష్యంగా చేసుకుని భారీ విచ్ఛిన్నకర చర్యలకు కుట్ర జరుగుతోందన్న వార్త ఇప్పుడు రైల్వే వర్గాల్లో కలకలం రేపుతోంది. వందే భారత్ రైళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు బెదిరింపు లేఖ అందడంతో భద్రతా దళాలు హై అలర్ట్ ప్రకటించాయి. అయితే, ఈ నెల 3న పోస్టు ద్వారా రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఒక లేఖ అందింది. ఆ లేఖలో హైదరాబాద్‌లో మకాం వేసిన నలుగురు సభ్యుల జిహాదీ బృందం వందే భారత్ రైళ్లను టార్గెట్‌గా చేసుకుని బాంబులు అమర్చి, సుమారు 250 మందిని హతమార్చడమే వారి ప్రధాన లక్ష్యమని ఆ ఆగంతకుడు హెచ్చరించాడు.

లేఖ అందిన వెంటనే అప్రమత్తమైన రైల్వే రక్షణ దళం, ప్రభుత్వ రైల్వే పోలీస్, ఇంటెలిజెన్స్ విభాగాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ వంటి కీలక స్టేషన్లలో వందే భారత్ రైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు రైల్వే ట్రాక్‌లను, కోచ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ, అనుమానితుల కదలికలపై నిఘా పెంచారు.

## ఎస్బీఐ వినియోగదారులకు పిడుగులాంటి వార్త.. ఇక నుంచి ఛార్జీల మోతే!




న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు షాకిచ్చింది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న ఐఎంపీఎస్ నగదు బదిలీ సేవలపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఫిబ్రవరి 15 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సాధారణంగా అత్యవసర నగదు బదిలీల కోసం వినియోగించే ఐఎంపీఎస్ సేవలపై బ్యాంక్ పరిమితులను విధించింది. దీని ప్రకారం.. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు యోనో యాప్ ద్వారా చేసే లావాదేవీలకు ఈ ఛార్జీలు వర్తిస్తాయి. బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రూ. 25,000 వరకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. రూ.25,001 నుంచి రూ.1,00,000 వరకు రూ.2 ప్లస్ జీఎస్టీ, రూ.1,00,001 నుంచి రూ. 2,00,000 వరకు రూ.6 ప్లస్ జీఎస్టీ, రూ.2,00,001 నుంచి రూ.5,00,000 వరకు రూ.10 ప్లస్ జీఎస్టీ చార్జ్ చయనున్నారు.

కాగా, రూ.25 వేల లోపు చేసే లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించకపోవడం సామాన్య వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. నేరుగా బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లి చేసే IMPS ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు. అవి పాత పద్ధతిలోనే రూ.2 నుంచి రూ.20 వరకు కొనసాగుతాయి. అదేవిధంగా డిఫెన్స్, కేంద్ర ప్రభుత్వం, రైల్వే, పోలీసు సిబ్బందికి చెందిన శాలరీ అకౌంట్లకు, అలాగే కొన్ని ప్రత్యేక సేవింగ్స్ ఖాతాలకు మాత్రం ఈ ఛార్జీల నుంచి మినహాయింపు ఉంటుంది. డిజిటల్ పద్ధతిలో చేసే NEFT, RTGS లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని బ్యాంక్ స్పష్టం చేసింది.

# రేవంత్ 'పంచనగరి' విజన్.. ఉత్తర తెలంగాణకు మెగా సిటీ కారిడార్

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా ఉండగా.. సైబరాబాద్‌తో కలిపి అది ట్రై సిటీగా మారింది. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ పూర్తయితే అది క్వాడ్ సిటీ అవుతుంది. అయితే, ఉత్తర తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వరంగల్, హన్మకొండ, కాజీపేట (త్రినగరి) ప్రాంతాలను కరీంనగర్, హుజూరాబాద్‌లతో అనుసంధానిస్తూ ఒకే 'సిటీ బెల్ట్'గా మార్చాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కలలుగంటున్న 'పంచనగరి'.

అభివృద్ధే ధ్యేయంగా...

హైదరాబాద్ నగరంపై విపరీతమైన ఒత్తిడిని తగ్గించి, ఉపాధిని వికేంద్రీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ కారిడార్‌లో వరంగల్, కరీంనగర్ నగరాల వెలుపల రింగ్ రోడ్లను (ఓఆర్ఆర్) నిర్మించి, వాటిని అనుసంధానించడం ద్వారా రవాణా వేగవంతం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు నగరాల మధ్య భారీ ఇంటిగ్రేటెడ్ డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేసి, బయో వేస్ట్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం, ఐటీ సెక్టార్ హబ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ఉపాధి మార్గాలకు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చటం లక్ష్యంగా పెట్టుకున్నారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పూర్తి చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ఈ ప్రాజెక్టులో కీలకంగా మారనున్నాయి.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రేవంత్ రెడ్డి మూడు మండలాలుగా విభజించారు. CURE: హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఉండే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, PURE: ఓఆర్ఆర్, ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న తయారీ రంగం. RARE: రీజినల్ రింగు రోడ్డుకు ఆవల ఉండే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాంతం. ఈ విభజనలో వరంగల్–కరీంనగర్ కారిడార్ తెలంగాణకు మరో హైదరాబాద్‌లా నిలవనుంది. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా.. టైర్–2 నగరాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్ ఇప్పటికే విద్యా కేంద్రంగా ఉంది. దానికి కరీంనగర్ పారిశ్రామిక శక్తి తోడైతే ఉత్తర తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌గా మారునుంది. స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు కొత్త పుంతలు తొక్కే ఛాన్స్ ఉంది.

# హైదరాబాద్ నాంపల్లిలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

కాగా, పది రోజుల క్రితం నాంపల్లి బచాస్ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మట్నొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఫర్నీచర్ దుకాణంలోని సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. అయితే అప్పటికే సెల్లార్‌లో వాచ్‌మెన్ ఇద్దరు పిల్లలు, మరో మహిళ ఉండిపోయారు. వారు బయటకు వచ్చేందుకు దారి లేకపోవటంతో వారిని రక్షించేందుకు అక్కడే పని చేసే మరో ఇద్దరు యువకులు వెళ్లారు. ఆ ముగ్గుర్ని రక్షించే క్రమంలో దట్టమైన పొగ కమ్ముకొని వారికి దారి కనిపించలేదు. అక్కడ ఫర్నీచర్ తయారీకి వాడే ఫోమ్, ఇతర సామాగ్రి ఉండటంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఎటూ వెళ్లలేని పరిస్థితుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 18 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత వారి మృతదేహాలను బయటకు తీసుకొచ్చారు.

ఈ ఘటన తర్వాత హైడ్రా నగరంలో స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది సెల్లార్లు ఆక్రమస్తే బిల్డింగులు సీజ్ చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు పలు దుకాణాలు సీజ్ చేసింది కూడా. అయితే కొందరు వ్యాపారులు లాభాపేక్ష కోసం సెల్లార్లను కూడా వదలకుండా కమర్షిల్ పర్పస్ కోసం వాడుకుంటున్నట్లు తెలిసింది. దీంతోనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలు కోల్పోతున్నారు.

## చర్లపల్లి తల్లీపిల్లల సూసైడ్ కేసు.. ఎట్టకేలకు వీడిన మిస్టరీ!



న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌కు చెందిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయారెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మిస్టరీ వీడినట్లుగా తెలుస్తోంది. డిప్రెషన్ తోనే ఆమె చనిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చారు. అయితే ఆమె డిప్రెషన్‌కు కారణాలపై కేసులో మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నట్లుగా తెలుస్తోంది. మొదటి నుంచి తల్లి మాటలను తూచా తప్పకుండా పాటించేలా పిల్లలు ఉండటంతో, ఆ కంట్రోల్‌తోనే వాళ్లను కూడా ఆమె తన వెంట తీసుకెళ్లినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. తల్లి ఏం చెబితే అది చేసేందుకు సిద్ధమై విజయారెడ్డితో కలిసి పిల్లలు కూడా జనవరి 30న రాత్రి హైదరాబాద్–ఘట్‌కేసర్ మార్గంలో చర్లపల్లి వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

ఇక విజయారెడ్డి రెండో ఫోన్ వాడారనే ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని పోలీసులు వెల్లడించారు. అదేవిధంగా చనిపోవడానికి వారం రోజుల ముందు కాల్‌డేటాపై కూడా సమగ్రంగా విచారణ చేపట్టామని తెలిపారు. కేసులో ఆమె పనిచేసే ఆఫీసులో 16 మందితో పాటు, బంధువులను విచారించగా ఎలాంటి అనుమానాస్పద లీడ్ దొరకలేదని పోలీసులు స్పష్టం చేశారు.

## మ్యాన్ హోల్ మూతల చోరీపై సీఎం సీరియస్.. ఆర్థిక సంక్షోభమే కారణమా?

సర్గోధాలో కూడా ఒక చిన్నారి మ్యాన్‌హోల్‌లో పడి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. ఈ ఘటనలపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తమవడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. గటర్ మూతలను దొంగిలించినా, కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన శిక్షలు తప్పవని సీఎం మరియం నవాజ్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

ముఖ్యమంత్రి మరియం నవాజ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మ్యాన్‌హోల్ మూతలను దొంగిలించినా, అమ్మినా లేదా కొనుగోలు చేసినా 1 సంవత్సరం నుండి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. తెరిచి ఉన్న మ్యాన్‌హోల్ వల్ల ఎవరైనా ప్రాణాలు కోల్పోతే, దానికి కారణమైన వారికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల (పాకిస్థాన్ రూపాయలు) భారీ జరిమానా విధిస్తారు. కేవలం దొంగలపైనే కాకుండా, ఆ ఇనుమును కొనుగోలు చేసే స్క్రాప్ డీలర్లు, ఫ్యాక్టరీలపై కూడా నిఘా పెంచారు. కొన్ని సందర్భాల్లో సంస్థలకు రూ. 10 కోట్ల వరకు జరిమానా విధించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

అసలు దొంగతనాలు ఎందుకు?: మ్యాన్ హోల్ మూతల దొంగతనాలకు అసలు కారణం అక్కడ నెలకొన్న ఆర్థిక సంక్షోభమని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజం కాదని పాక్ మీడియా చెబుతోంది. పాకిస్థాన్ మార్కెట్‌లో ఒక కొత్త మ్యాన్‌హోల్ మూత ధర రూ. 8,000 నుండి రూ. 12,000 వరకు ఉంటుంది. దీనికి ఉండే సుమారు 30 కిలోల బరువైన ఇనుప రింగ్ కోసం దొంగలు వీటిని ఎత్తుకెళ్తున్నారు. పాత ఇనుము మార్కెట్‌లో ఇది తక్షణ నగదును ఇస్తుండటంతో, ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా మారింది. "మేము ఉదయం మూతలు వేసి వెళ్తుంటే.. సాయంత్రానికల్లా అవి మాయమవుతున్నాయి" అని సీఎం మరియం నవాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. 2025 డిసెంబర్‌లో డాన్ న్యూస్ ప్రచురించిన నివేదిక ప్రకారం, అక్రమ వ్యాపారంలో పాల్గొన్న సంస్థలపై రూ.100 కోట్ల వరకు జరిమానా విధించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయనుంది. ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచనున్నారు. నీటి సరఫరా, మురుగునీటి శాఖలకు గటర్ మూతలు మాయమైతే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

# బొగ్గు గనిలో భారీ పేలుడు.. 25 కు చేరిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 25 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రకటించారు. పేలుడు ధాటికి గని లోపలి భాగం కుప్పకూలిపోవడంతో, లోపల పని చేస్తున్న కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. మృతుల్లో ఎక్కువ మంది అస్సాం, నేపాల్‌కు చెందిన వలస కూలీలే ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గని లోపల చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. శనివారం నాటికి గని నుండి 25 మృతదేహాలను వెలికి తీసినట్లు రెస్క్యూ టీమ్ వెల్లడించింది. ఇంకా ఎవరైనా లోపల చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు కొనసాగుతోంది. గాయపడిన మరికొందరు కార్మికులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గని లోపల గాలి వెలుతురు సరిగ్గా లేకపోవడం, కుప్పకూలిన శిథిలాల వల్ల సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది.

ఈ ఘటనపై మేఘాలయ ప్రభుత్వం సీరియస్ అయింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధించిన ప్పటికీ, అక్రమంగా గనిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై పోలీసులు ఇద్దరు యజమానులను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ విషాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అక్రమ మైనింగ్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా అధికారులను ఆదేశించారు.

# దేశ రాజకీయాల్లో సెన్సేషన్... ఫోర్జరీ కేసులో ఎంపీ అరెస్ట్

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): దేశ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీహార్‌లోని పూర్ణియా నియోజకవర్గ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ ను శనివారం తెల్లవారుజామున పాట్నా పోలీసులు అరెస్ట్ చేశారు. 1995 నాటి ఫోర్జరీ కేసులో ఆయన కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నేపథ్యంలో ఆయన అరెస్ట్ అనివార్యమైంది. రాత్రి సుమారు 50 మంది పోలీసులు పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు పాట్నాలోని మండిరి ప్రాంతంలో ఉన్న ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులకు, మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది.

నేను కోర్టును గౌరవిస్తా.. పప్పు యాదవ్

అరెస్ట్ సమయంలో పప్పు యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని, సాదాసీదా దుస్తుల్లో వచ్చిన ఓ అధికారి వద్ద ఆయుధం ఉందని ఆయన ఆరోపించారు. తాను కోర్టును గౌరవిస్తానని, ఉదయం 11 గంటలకు తానే స్వయంగా హాజరవుతానని పోలీసులతో వాదించారు. చివరకు అర్ధరాత్రి దాటాక పోలీసులు పప్పు యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం ఐజీఐఎంఎస్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.


కేసు నేపథ్యం ఇలా..

1995లో పాట్నాలోని గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో వినోద్ బిహారీ లాల్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పప్పు యాదవ్‌పై కేసు నమోదైంది. ఎంపీ కార్యాలయం కోసం వినోద్ బిహారీ లాల్ వద్ద ఆస్తిని అద్దెకు తీసుకునే క్రమంలో పప్పు యాదవ్ మోసపూరితంగా ఫోర్జరీకి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో చాలా కాలంగా ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో ఎంపీ–ఎమ్మెల్యే కోర్టు ఇటీవలే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయితే, పప్పు యాదవ్‌పై రాజకీయంగా కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆయన మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పాట్నా హాస్టళ్లలో జరుగుతున్న వ్యభిచార ముఠాల గురించి, అలాగే ఒక నీట్ అభ్యర్థి మరణం గురించి ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకే తనపై ఈ చర్య తీసుకున్నారని వారు మండిపడుతున్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగించుకుని ఢిల్లీ నుంచి రాగానే తనను అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని పప్పు యాదవ్ ఆరోపించారు.

## కేకే కుమారుడికి బెదిరింపులు.. బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు

న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కుమారుడు వెంకట్‌కు బెదిరింపులు రావడం ప్రస్తుతం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్‌లోని 1,100 గజాల స్థలానికి సంబంధించిన వ్యవహారంలో హైకోర్టులో గడీల రఘువీర్ రెడ్డి, అన్వేష్ రెడ్డి కలిసి పిల్ వేసి వెంకట్‌ను తీవ్రంగా బెదిరింపులకు గురిచేసినట్లుగా తెలుస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలన్నా లేదా పనులు సజావుగా సాగాలన్నా తమకు రూ.3 కోట్లు ఇవ్వాలని నిందితులు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడంతో వెంకట్ ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే తనను వేధిస్తున్నారని, ప్రాణహాని ఉందని వెంకట్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిందితులు తనను మానసికంగా ఇబ్బంది పెడుతూ, భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సోనియా గాంధీ ఓటరు నమోదు వివాదంలో కీలక మలుపు




న్యూస్ డెస్క్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): భారత పౌరసత్వం రాకుండానే ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకున్నారనే ఆరోపణలతో సోనియా గాంధీ కోర్టు విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇందులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పౌరసత్వం, ఓటరు జాబితాలో పేరు నమోదుకు సంబంధించిన వివాదం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కీలక దశకు చేరుకుంది. వివరాల్లోకి వెళితే.. సోనియా గాంధీకి 1983లో భారత పౌరసత్వం లభించగా, అంతకంటే మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరును న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో అక్రమంగా చేర్చారని వికాస్ త్రిపాఠి అనే అడ్వకేట్ ఫిర్యాదు చేశారు. ఇది ఫోర్జరీ, మోసం, ఎన్నికల చట్టాల ఉల్లంఘన కిందికి వస్తుందని, దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. అయితే, గతంలో ఈ పిటిషన్‌ను విచారించిన మెజిస్ట్రేట్ కోర్టు, తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ దీనిని కొట్టివేసింది.

దీంతో అతను మెజిస్ట్రేట్ కోర్టు నిర్ణయం పై అసంతృప్తి చెందడంతో పాటు.. కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశాడు. కాగా ఈ పిటిషన్ ను స్వీకరించిన కోర్టు.. దీనిపై స్పందించాలని కోరుతూ గత ఏడాది డిసెంబర్‌లో సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, సోనియా గాంధీ తరపు న్యాయవాదులు శనివారం కోర్టులో తమ వివరణాత్మక సమాధానాన్ని దాఖలు చేశారు. గత విచారణ సమయంలో సమాధానం ఇవ్వడానికి కొంత సమయం కోరగా, తాజాగా వారు సమర్పించిన అఫిడవిట్‌ను కోర్టు రికార్డుల్లోకి తీసుకుంది. ఈ పరిణామంతో కేసు విచారణలో కీలక పురోగతి లభించినట్లయింది. ఇదిలా ఉంటే ఈ కేసును శనివారం విచారించాల్సి ఉండగా, తదుపరి సమగ్ర విచారణను కోర్టు ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఓటర్ల నమోదు ప్రక్రియలో జరిగినట్లుగా చెబుతున్న లోపాలు, పౌరసత్వ నిబంధనల ఉల్లంఘనపై ఆ రోజున కోర్టు సుదీర్ఘంగా వాదనలు వినునుంది. పౌరసత్వం రాకముందే ఓటరుగా ఎలా నమోదయ్యారనే అంశంపై పిటిషనర్ తన వాదనలను బలంగా వినిపిస్తుండగా, సోనియా గాంధీ తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను ఎలా తిప్పికొడతారనేది ఇప్పుడు రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# 5వ వార్డులో బీజేపీ అభ్యర్థి రాధిక - సోమశేఖర్ ప్రచారం ముమ్మరం

### పెరుగుతున్న మున్సిపల్ ఎన్నికల వేడి





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 07: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న వేళ, 5వ వార్డులో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధిక సోమశేఖర్ ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు."కమలం పువ్వు గుర్తుకే మన ఓటు" అనే నినాదంతో కార్యకర్తలతో కలిసి ఆమె వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతి కాలనీ, ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాధిక సోమశేఖర్ మాట్లాడుతూ, ప్రజల ఓటే వార్డు భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు.అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలందించడమే తన లక్ష్యమని తెలిపారు.గెలిస్తే ప్రజల భాగస్వామ్యంతో 5వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.బీజేపీ స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో 5వ వార్డులో కమలం పువ్వు వికసించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందని, అభివృద్ధి కోసం ఓటర్లు సరైన నిర్ణయం తీసుకుంటారని వారు అన్నారు.

# స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ 16వ వార్డులో అంగడి రజిత కృష్ణ జోరుగా ప్రచారం



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 07: స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంగడి రజిత కృష్ణ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా ప్రారంభించారు.కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు.వాడవాడకు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, తనకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా అంగడి రజిత కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# భౌతిక వాదం-ఆదర్శవాదం అంశంపై సదస్సు



తెలుగు గళం న్యూస్ ధర్మసాగర్ ఫిబ్రవరి 07: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల్లో, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే దిశగా ఫిబ్రవరి నెల సైన్స్ కార్యక్రమాల భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "భౌతిక వాదం-ఆదర్శవాదం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ధర్మసాగర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, రసాయన శాస్త్రంలో పునరావృత ధర్మాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త డి. మిత్రు మెండలీవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్పటివరకు తెలిసిన 63 మూలకాలను వాటి పరమాణు బరువుల పెరుగుదల క్రమంలో శాస్త్రీయంగా క్రమబద్ధీకరించిన మెండలీవ్ పరిశోధన ఆధునిక పునరావృత పట్టిక అభివృద్ధికి దోహదపడిందన్నారు. ఈ పరిశోధనల ఫలితంగానే మందులు, ఎరువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి అనేక శాస్త్ర--సాంకేతిక ఆవిష్కరణలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు.ప్రకృతిని కేవలం పంచభూతాలకే పరిమితం చేయకుండా పదార్థాల అసలు స్వరూపాన్ని శాస్త్రీయంగా అవగాహన చేసుకుని మానవ సంక్షేమానికి విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలనేదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ, రమ్యశ్రీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనపూర్ లో 18కి 18వార్డులు కాంగ్రెస్ గెలవబోతుంది

- ఈ జన ప్రభంజనాన్ని చూస్తేనే తెలుస్తుంది వార్ వన్ సైడే అని
- స్టేషన్ ఘనపూర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా
- ఓటు హక్కు మాత్రమే కాదు అభివృద్ధికి ఆయుధం
- గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ఊ దరగొట్టింది
- ఒక్కరికీ ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు
- లక్ష కోట్ల కమిషన్ల కోసం కూలిపోయిన కాళేశ్వరం కట్టింది
- అడిగిన వెంటనే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే
- ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయి
- ఏ వార్డులో చుసినా సిసి రోడ్లు, డ్రైనేజిలు సరిగా లేవు
- మన మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
- 11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఘనపూర్ మున్సిపాలిటీకి మరో 50 కోట్ల నిధులు మంజూరు
- నియోజకవర్గానికి వచ్చే ఇండ్లతో పాటు అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు







తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 07: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 18కి 18వార్డులు గెలిచి ముఖ్యమంత్రికి బహుమానంగా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు నేరుగా మేలు చేసే పథకాలను అమలు చేస్తోందన్నారు. పేదవాడికి భరోసా కల్పించే విధంగా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు అమలులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని తెలిపారు.గత పది సంవత్సరాల్లో పేదవాడికి ఇల్లు కట్టుకునే కల కలగానే మిగిలిందని, అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బొమ్మలు చూపించి ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసినా పేదలకు ఇళ్లు మాత్రం ఇవ్వలేదని తీవ్రంగా విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇంటి విస్తీర్ణాన్ని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తూ గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షా యాభైవేల ఇళ్లు పూర్తయ్యాయని, మరో మూడు లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఏప్రిల్ నెలలో తప్పనిసరిగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వచ్చే కోటాతో పాటు అదనంగా ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి మరో 50కోట్లు చేసే విధంగా ముఖ్యమంత్రికి నా తరపున సిఫార్సు చేస్తానని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వానికే మద్దతు ఇచ్చి, సంక్షేమ పాలనను కొనసాగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...కాంగ్రెస్ జన ప్రబంజానాన్ని చూస్తేనే తెలుస్తుంది వార్ వన్ సైడ్ అయ్యిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు.గత పాలకుల హయాంలో స్టేషన్ ఘనపూర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, హామీలకే పరిమితమైన పాలన కొనసాగిందని విమర్శించారు. కడియం శ్రీహరి శ్రమ ఫలితంగానే స్టేషన్ ఘనపూర్ కు మున్సిపాలిటీ హోదా లభించిందని గుర్తు చేశారు.గతంలో మున్సిపాలిటీ చేస్తామని మాటలకే పరిమితమైన నేతలే ఇప్పుడు ఓటు అడగడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కేవలం రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి దాదాపు రూ.1400 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నా రని చెప్పారు.సెప్టెంబరులోనే రూ.50 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులు సక్రమంగా వినియోగించాలంటే స్వచ్ఛమైన పాలన ఇచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత పాలనలో అవినీతి కారణంగా డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక వసతులు అస్తవ్యస్తమయ్యాయని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే వాటిని సరిదిద్దుతోందన్నారు.మున్సిపాలిటీ హోదా తీసుకువచ్చింది కాంగ్రెస్ అయితే, దాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూడా కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.ప్రత్యర్థి పార్టీలకు ఓటేస్తే అభివృద్ధి నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే మరో రూ.50 కోట్ల నిధులు కూడా తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, అభివృద్ధికి ఆయుధమని వ్యాఖ్యానించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి 500 ఇళ్లు మంజూరు చేస్తామని, ప్రతి వార్డుకు 25 ఇళ్ల చొప్పున కేటాయిస్తామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మరిన్ని ఇళ్లు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పారు.ఇప్పటికే ఎంపీగా తాను స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీకి రూ.3.5 కోట్ల నిధులు మంజూరు చేశానని తెలిపారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇన్‌చార్జి మంత్రి కలిసి స్టేషన్ ఘనపూర్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మున్సిపల్ చైర్మన్ కూడా కాంగ్రెస్ వాడేనని, స్టేషన్‌గనపూర్ ను కాంగ్రెస్ అడ్డాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.....అడిగిన వెంటనే స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ గారికే దక్కుతుందని తెలిపారు.మున్సిపాలిటీ గా మారిన ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళగానే 50కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు.ఇప్పటికే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 1400కోట్ల రూపాయలతో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. మన ఘనపూర్ మున్సిపాలిటీలో చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఏ వార్డుకు వెళ్లినా, ఏ కాలనీకి వెళ్లినా సరైన సిసి రోడ్లు లేవు, డ్రైనేజిలు లేవు, వరద కాలువలు లేవని తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు అన్ని పరిష్కారం అయి అభివృద్ధిలో మాడల్ మున్సిపాలిటీ గా నిలవాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలని తెలిపారు. అందుకు మనం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 18కి 18వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చాడని, పనులు, పదవులు, పథకాలు అమ్ముకొని అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అధికారంలో ఉన్ననాడే ఏమి చేయని వాడు, ఇప్పుడు ఎం చేస్తాడు, ఎలా చేస్తాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మనమే తీవ్రంగా నష్టపోతామని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 18వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, పరిశీలకులు, భారీగా తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ తక్షణ ఆర్థిక సహాయం



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: నర్సంపేటకు చెందిన ప్రసాద్ అనే యువకుడు రెండు రోజుల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అతని ఒక చేయి భుజం ఎముక విరగడంతో పాటు రెండు మోకాళ్లు కూడా విరిగినట్లు వైద్యులు తెలిపారు. అత్యంత పేద కుటుంబానికి చెందిన ప్రసాద్ చికిత్స ఖర్చులు భరించలేని దుస్థితిలో ఉన్నాడని తెలిసింది.ఈ విషయం తెలుసుకున్న ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ వెంటనే స్పందించి, దాతలను సమీకరించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు.శనివారం రోజు జనగామకు చెందిన ఫౌండేషన్ సభ్యులు బేతపూడి శేఖర్ వరంగల్‌కు వెళ్లి ప్రసాద్ కుటుంబానికి ఆ సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్‌కు, దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, సహాయం అందించిన దాతలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.సమాజంలో ఉన్న సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, పేదలకూ బాధితులకూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ కార్యకలాపాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# బీసీ రిజర్వేషన్ అడ్డుకున్న వ్యక్తికి బిఆర్ఎస్ టికెట్ - జాగృతి విమర్శ



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ డెస్క్: తెలంగాణలో బీసీలకు అన్యాయం చేసిన పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం రోజు తెలంగాణ జాగృతి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందన్నారు.బీసీలను ఏకం చేసి, వారి హక్కుల కోసం ఉద్యమం చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది జాగృతి అధ్యక్షురాలు కవితక్కేనని ఆయన అన్నారు. కవితక్క నాయకత్వంలో వచ్చిన ఒత్తిడివల్లే ప్రభుత్వం బిల్లు, ఆర్డినెన్స్, జీవో వంటి చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.అయితే బిఆర్ఎస్ పార్టీ మాత్రం బీసీ రిజర్వేషన్ అడ్డుకునేందుకు తెరవెనుక నుంచి మద్దతు ఇచ్చి, భుట్టంగారి మాధవరెడ్డితో కోర్టులో పిటిషన్ వేయించి అవకాశాలను అడ్డుకుందని ఆరోపించారు.బీసీల ఐక్యతకు భంగం కలిగించేందుకు బిఆర్ఎస్ పార్టీ బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్, ప్రతిపక్షంలో బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని బీసీ ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఈ మూడు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.బీసీ రిజర్వేషన్ రాకుండా చేసిన భుట్టంగారి మాధవరెడ్డికి బహుమతిగా బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం బీసీ వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.బీసీలందరూ ఏకమై బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.బీసీల రాజకీయ సాధికారత కోసం కవితక్క స్వంత పార్టీని వదిలి ఉద్యమం చేస్తోందని, జాగృతి - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కలిసి నిలబెట్టిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఆ అభ్యర్థులు లేని చోట ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చండి శ్రీనివాస్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా నాయకులు బసవేణి రాజేందర్, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై సంపూర్ణ అవగాహన పెంచుకుందాం!

## నేటి డిజిటల్ యుగంలో ఇదే మన ప్రథమ చికిత్స




నేటి సాంకేతిక, డిజిటల్ యుగంలో మనం ఎంత వేగంగా అభివృద్ధి చెందామో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక వ్యవస్థలపై సరైన అవగాహన, అప్రమత్తత పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేస్తేనే నేడు జరుగుతున్న ఘరానా సైబర్ నేరాల బారిన పడకుండా మనం రక్షించుకోగలం.ప్రధానంగా యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్న పరిస్థితుల్లో, ఆ దిశగా ఒక చిన్న ఆలోచనాత్మక ప్రయత్నమే ఈ వ్యాసం. ఈ విషయాలు తెలిసినవే అయినా, మరోసారి బాధ్యతగా గుర్తుచేసే ప్రయత్నంగా భావించాలి.

**సెల్‌ఫోన్ వినియోగం**

గత పదేళ్లలో స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగింది. అది నేటి జీవన విధానంలో ముఖ్య భాగమైంది. అయితే సెల్‌ఫోన్ చేసే మేలు ఎంత ఉందో, దాని ద్వారా వచ్చే ప్రమాదాలు కూడా అంతే ఉన్నాయి. కాబట్టి వినియోగంలో జాగ్రత్త అవసరం.

**బెట్టింగ్‌ల ప్రభావం**

ఇటీవల బెట్టింగ్‌లు ప్రధాన సమస్యగా మారాయి.కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తూ, యువతను తప్పుదారి పట్టిస్తున్నాయి. ఇవి సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.

**సైబర్ నేరాల పద్ధతులు**

సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు.కేవైసీ అప్డేట్ చేయాలని, కార్డు బ్లాక్ అవుతుందని భయపెట్టి ఓటీపీలు అడగడం, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్ చేయడం, గిఫ్ట్ వోచర్లు, క్యాష్‌బ్యాక్ పేరుతో మోసం చేయడం, సిమ్ స్వాపింగ్ ద్వారా బ్యాంక్ సందేశాలను స్వాధీనం చేసుకోవడం, యూపీఐ కలెక్ట్ రిక్వెస్టుల ద్వారా డబ్బు దోచుకోవడం వంటి మోసాలు విస్తరిస్తున్నాయి.ఏ బ్యాంక్ అధికారి లేదా ఈ-కామర్స్ సంస్థ మీ వ్యక్తిగత వివరాలు ఫోన్ ద్వారా అడగదు.అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లనే ఉపయోగించాలి.సైబర్ నేరానికి గురైతే వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలి. సకాలంలో ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఉంటుంది.

**క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు**

క్రిప్టో పేరుతో మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాలు పెరుగుతున్నాయి.పెట్టుబడి పెట్టే ముందు సంస్థ చట్టబద్ధత, అనుమతులు, విశ్వసనీయతను క్షుణ్ణంగా పరిశీలించాలి.

**డిజిటల్ సినిమా పైరసీ**

ఆన్‌లైన్ పైరసీ సినిమా పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. సినిమాలు విడుదలైన కొద్ది నిమిషాల్లోనే అక్రమంగా వెబ్‌సైట్లు, యాప్‌లు, సోషల్ మీడియాలో చేరుతున్నాయి. ఇది చట్ట విరుద్ధమని గుర్తుంచుకోవాలి.

**వాహనాల దొంగతనాలు**

ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాలీల దొంగతనాలు పెరుగుతున్నాయి.వాహనాలకు సరైన పత్రాలు ఉండాలి.అనుమానాస్పద కొనుగోళ్లకు దూరంగా ఉండాలి.ఇళ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీటీవీ ఏర్పాటు చేయాలి. ఇంటిని కిరాయికి ఇస్తే ఆధార్, చిరునామా వంటి వివరాలు తప్పనిసరిగా సేకరించాలి.విపత్కర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసు సహాయం పొందవచ్చు.

**ఏటీఎం మోసాలు**

ఏటీఎంల వద్ద సహాయం చేస్తున్నట్టు నటించి కార్డులు మార్చే మోసాలు జరుగుతున్నాయి.అపరిచితుల సహాయం తీసుకోరాదు.

**అవగాహన - అప్రమత్తత**

తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను జాగ్రత్తగా చూడాలి. పిల్లలకు సెల్‌ఫోన్ ఇస్తే పర్యవేక్షణ అవసరం. డిజిటల్ అరెస్ట్ వారెంట్ పేరుతో భయపెట్టినా నమ్మరాదు.సైబర్ అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం సమాజానికి మేలు చేస్తుంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగం చేస్తున్న సేవలు ప్రశంసనీయం.నేరం జరిగిన తర్వాత చింతించడం కంటే, ముందుగానే అవగాహన పెంచుకోవడం మంచిది.మనకు తెలిసిన విషయాలను మరొకరికి చెప్పడం ద్వారా సమాజాన్ని రక్షించవచ్చు. సరైన అవగాహనతో యువత సురక్షిత మార్గాన్ని ఎంచుకుంటుందని ఆశిద్దాం.



పరాంకుశం రఘు నారాయణ
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
గ్రామం: తొర్రూరు, మహబూబాబాద్
చరవాణి: 9949749987

# స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో

## కాంగ్రెస్ అభ్యర్థి బూర్ల శంకర్ హోరాహోరీ ప్రచారం



తెలుగు గళం న్యూస్, స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 07: మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో స్టేషన్ ఘన్‌పూర్ పట్టణంలో రాజకీయ వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ క్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన బూర్ల శంకర్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక గుర్తు అయిన “చేయి” గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరుతున్నారు.ఈ సందర్భంగా బూర్ల శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యల సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించి సమగ్ర అభివృద్ధి సాధిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్ పర్యటనకు ఏర్పాట్లు

## గొండ-చెల్పూర్ ప్రాంతాల్లో హెలిప్యాడ్‌లు, సభా ప్రాంగణాన్ని పరిశీలించిన సీఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవరెడ్డి





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: ఈరోజు జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను సీఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి శ్రీ వాసుదేవరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్‌లతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు.మొదటగా రేగొండ మండలం కొడవటంచలో పర్యటించిన అధికారులు,ముఖ్యమంత్రి రాకకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు.అలాగే కోటంచ దేవస్థానం పరిసరాలు, ఆలయ భద్రత, పూజా కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు,ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన విశ్రాంతి భవనం (గెస్ట్ హౌస్) పనులను పరిశీలించారు.సీఎం పూజా కార్యక్రమాల అనంతరం విశ్రాంతి భవనాన్ని ప్రారంభించి, అనంతరం దేవాలయాన్ని పరిశీలించనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.అనంతరం అధికారులు ఘనపురం మండలం చెల్పూర్ పరిధిలోని వేయి క్వార్టర్స్ ఎదురుగా నిర్వహించనున్న బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకొని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న వేదిక, హెలిప్యాడ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, వీఐపీ రూట్, పార్కింగ్, భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ప్రత్యేక సెక్యూరిటీ అధికారి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భద్రత, ప్రజల సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ అన్నీ సమగ్రంగా అమలు చేయాలని సూచించారు.సీఎం కొడవటంచలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం భూపాలపల్లికి చేరుకొని చెల్పూర్ పరిధిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.విద్యుత్తు శాఖ అధికారులు సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వీఐపీ రూట్‌లలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా బ్యాకప్ జనరేటర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు.సభకు హాజరయ్యే ప్రజలు స్పష్టంగా కార్యక్రమాన్ని వీక్షించేలా సభా ప్రాంగణంలో 11 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆర్ ఌ బి శాఖ అధికారులు హెలిప్యాడ్ ప్రాంతంలో ధూళి లేవకుండా ముందస్తుగా నీళ్లు చల్లే ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా హెలిప్యాడ్ పరిసరాల్లో బెలూన్లు, ఫ్లెక్సీలు, ఇతర అలంకరణలు ఏర్పాటు చేయరాదని స్పష్టంగా ఆదేశించారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్పెషలిస్ట్ వైద్యులతో కూడిన వైద్య బృందాలను సిద్ధం చేయాలని, సేఫ్ హౌస్ ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మూడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీ అశోక్ కుమార్, ఆర్డిఓ శ్రీ హరికృష్ణ, పోలీసు అధికారులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ నియోజకవర్గ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి”





సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి7 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలోని శ్రీ దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాసరి వెంకటరామిరెడ్డి( చిట్టి నాయన) సహకారంతో సీఎం కప్ నియోజవర్గ స్థాయి ఆటల పోటీలు కార్యక్రమాన్ని శనివారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో: సత్తుపల్లి మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన),గంగారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి,ఉప సర్పంచ్ బెజవాడ రాధ, సత్తుపల్లి నియోజకవర్గం క్రీడాకారులు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, దాసరి మధుఅన్న యువసేన సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 16 వ వార్డులో అద్దంకి అనీల్ కుమార్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం”

## మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల గడప గడపకు”



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘంలో ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 16 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అద్దంకి అనీల్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి ఖమ్మంజిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి,సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి నాటి మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కేటాయించిన నిధులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లకు వివరిస్తూ ఓట్లు కారు గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఆయనతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు దొడ్డా శంకరరావు,రాగం వసంతరావు,గజేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల రాములు భౌతికయానికి నివాళి అర్పించిన గంట్ల గౌతమ్ రెడ్డి




తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ని మచ్చర్ల రాములు స్వర్గస్థులవగా వారి భౌతిక గాయానికి, పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మరిపెడ మండల నాయకులు గంట్ల గౌతమ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భారత్, వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి, గుండగని నరేష్ గౌడ్, కాసారపు రమేష్, గంధసిరి రవి, గంధసిరి లింగమూర్తి, ఉప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమంత లో సమ్మె సైరన్"

## రెండో రోజుకు చేరిన డి.ఎల్.ఆర్.కార్మికుల పోరాటం"

## వేతనం పెంచకుంటే నిరవధిక దీక్ష చేస్తాం:చలమాల విఠల్ రావు(సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి శివారులోని జెవిఆర్ సింగరేణి ఓ.సి లో గల సమంత కంపెనీ లో పని చేస్తున్న డి.ఎల్.ఆర్. కార్మికులు శుక్రవారం సమ్మె సైరన్ మోగించారు. శనివారంతో రెండో రోజుకు చేరింది.శనివారం సందర్శించి మద్దతు తెలిపిన సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కేవలం 400 రూపాయల వేతనం ఇవ్వడం దుర్మార్గమని కార్పోరేట్ యాజమాన్యాలు కార్మికుల రక్తం తాగుతున్న పాలకులు పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే 850 రూపాయలకు వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.మా భూములు కొనుగోలు చేసి పచ్చని పంట చేలను ధ్వంసం చేసి కోట్లు గడిస్తున్న సింగరేణి భూములు కోల్పోయిన పేదలకు డి ఎల్ ఆర్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చి వేతనం ఇవ్వకుండా ఉంటే సహించమన్నారు.సమంత యాజమాన్యం దిగి రాకుంటే నిరవధిక దీక్ష చేస్తామని హెచ్చరించారు.కేంద్రంలోని బీజేపీ మోదీ సర్కారు తెచ్చిన లేబర్ కోడ్లు అండ చూసుకొని కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని విఠల్ స్పష్టం చేశారు.ఫిబ్రవరి 12 న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో:సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తడికమళ్ళ చిరంజీవి,కార్మికులు దంత సాయికృష్ణ,ప్రసాద్,లక్ష్మణ్,ఆరీఫ్,రవితేజ,సురేష్,టి. నాగేంద్రబాబు,సతీష్ కుమార్,వీరభద్రం,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి 15 వ వార్డులో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థి చంటి"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి పట్టణంలోని 15 వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అక్షింతల వెంకటరామయ్య(చంటి) ప్రచారంలో తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు.ఈ వార్డులో స్థానికంగా ఉంటూ పేద ప్రజలలో ఒకడిగా మెలుగుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా చంటి మంచి పేరు తెచ్చుకున్నారు. కిరోసిన్ హాకర్ గా ప్రజలకు నాటి నుంచి సుపరిచితం.ఆర్థిక శక్తి లేకున్నా ఆశయం కలిగిన వ్యక్తిగా బరిలో ఉన్నానని తన గుర్తు కారు సీరియల్ నెంబర్ 01 పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తనను గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తానని,సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూస్తానని ఓటర్లకు స్పష్టమైన హామీ ఇస్తున్నారు.ఆయనతో పాటు వేంసూరు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు,పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ అడవిమల్లేల గ్రామ ఉప సర్పంచ్ మండడపు అశోక్ లాంటి రాజకీయ మెళకువలు తెలిసిన నిష్ణాతులు క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారు.

# 19 వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థిని పాకలపాటి గెలుపు తథ్యమా"





సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07 (తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘం ఎన్నికలు ఈ నెల 11 న జరగనున్న నేపథ్యంలో పట్టణంలోని 19 వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థి పాకలపాటి లక్ష్మి గెలుపు తథ్యమని స్పష్టం అవుతుంది.గతంలో ఈ వార్డు బిఆర్ఎస్ కు కంచుకోటగా ఉండటం కొత్తూరు ఉమామహేశ్వరరావు,అమరవరపు కృష్ణారావు ఆశీస్సులు లక్ష్మి కు మెండుగా వుండటం కూడా శుభ పరిణామశీ. ఆమె అత్త మామలు పాకలపాటి వసంతరావు,బేబీ ఆదర్శ దంపతులు ఇదే వార్డులో లెనిన్ వీధిలో ఉంటూ ప్రజలకు సీపీఎం గా అనేక సందర్భాలలో అండగా నిలబడి సేవ చేసిన విషయం,నిజాయితీకి మారుపేరుగా వారు జీవించిన విధానం కూడా లక్ష్మి కు దోహద పడుతుంది.

# సీఎం సభకు పకడ్బందీ ఏర్పాట్లు

## చెల్పూర్‌లో హెలిపాడ్, భద్రతా చర్యలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యంగా సీఎం రాకపోకలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులు, భద్రతా ఏర్పాట్లపై వారు అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, సీఎం సభకు హాజరయ్యే ప్రజలు, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హెలిపాడ్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, వాహనాల పార్కింగ్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా బ్యాకప్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సభా ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని,అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక పరికరాలు, ఫైర్ టెండర్లు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీఎం రాకపోకల మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా రహదారులను సిద్ధం చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, సీఎం సభ సందర్భంగా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సభా ప్రాంగణం, హెలిపాడ్ ప్రాంతం, పార్కింగ్ ప్రాంతాల్లో తగినంత పోలీసు బలగాలను మోహరించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ నిఘా, రూట్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు.సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. చిన్నపాటి లోపాలు కూడా జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సీఎం సభను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 21 వ వార్డ్ లో మందపాటి ప్రభాకర్ రెడ్డి విస్తృతప్రచారం"

## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07 (తెలుగుగళం)న్యూస్: ఖమ్మంజిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందపాటి ప్రభాకర్ రెడ్డి గడప గడపకు విస్తృతప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. 21 వ వార్డ్ గెలుపు దిశగా రాజకీయ రంగంలో , ప్రజాసేవా కార్యక్రమాలలో దీటైన మాటలతో , మాటలే కాదు చేతలతో వార్డు ప్రజలకి ఆదరణగా ఉంటూ ఈ ప్రయాణం అంచలంచెలుగా సాగుతోందనీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో 21 వ వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తంపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కరోనా సమయంలో ఆర్థిక సహాయం, ఆసుపత్రుల్లో వైద్యం అందించి పలువురికి అండగా నిలిచిన అనుభవాన్ని గుర్తు చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు , వార్డు సమస్యలపై పూర్తి అవగాహన తమ బలమని తెలిపారు.

# 19 వార్డులో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి విజయకుమారి"

## ప్రతి ఓటరును ఐదు సార్లు కలిసిన అభ్యర్థి పతి వెంకట నారాయణ రెడ్డి"

## గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న కర్నాటి"



సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి07 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో 19 వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నాటి విజయకుమారి తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు.వార్డులో ఉన్న ప్రతి ఓటరును శనివారం నాటికి విజయకుమారి తన పతి వెంకటనారాయణరెడ్డి తో కలసి ఐదుసార్లు కలసి ఓటు అభ్యర్థించారు.తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.అంతే కాకుండా గతంలో కూడా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అట్టి సానుభూతి కూడా కర్నాటి గెలుపుకు దోహద పడుతుంది. విజయకుమారి,వెంకట నారాయణ రెడ్డి లు మీడియాతో మాట్లాడుతూ తమ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

# సరస్వతి అంత్య పుష్కరాల పనులు మే మొదటి వారానికి పూర్తి చేయాలి

## రూ.30 కోట్లతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి : దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాళేశ్వరం: సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని అభివృద్ధి,సౌకర్యాల పనులు మే మొదటి వారం నాటికి పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా దేవాలయం, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను సందర్శించి జరుగుతున్న పనుల పురోగతిని ఆమె సమీక్షించారు.అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పోలీసు, విద్యుత్, ఆర్ ఒ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం రూ.30 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ పనుల పూర్తి కోసం నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని, ఇంకా కేవలం మూడు నెలల సమయం మాత్రమే ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో ప్రాధాన్యతగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.సరస్వతి ఆది పుష్కరాలకు సుమారు 40 లక్షల మంది భక్తులు హాజరయ్యారని, అంత్య పుష్కరాలకు సుమారు 60 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.పనుల పురోగతిని ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తామని, ఎక్కడైనా జాప్యం జరిగితే తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుదురుపల్లి--బీరసాగర్ రహదారి నిర్మాణానికి సంబంధించిన అంచనాలను వెంటనే సమర్పించాలని, సిరొంచం నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి నిర్మాణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.టెంట్ సిటీ ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్ వద్ద జనరేటర్ల ఏర్పాటు చేయాలని, పుష్కరాల విశిష్టతను చాటిచెప్పేలా మ్యూజియం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో పాటు స్వామి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పనుల సమన్వయం, పర్యవేక్షణ కోసం నోడల్ అధికారులను నియమించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంచనా ప్రతిపాదనల్లో ఏవైనా మార్పులు ఉంటే రెండు రోజుల్లో సమర్పించాలని, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పర్యవేక్షణకు సబ్ కలెక్టర్ శ్రీ మయాంక్ సింగ్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.అదే విధంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న ట్రాఫిక్, పార్కింగ్ రోడ్ మ్యాప్‌ను ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్‌కు వివరించారు. పుష్కరాల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.





# 12వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి

### వార్డు ప్రజలు మమ్ములను ఆదరించి ఆశీర్వదించండి..గెలుపు దశలో ముందంజ



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులో బరిలోకి దిగిన గంట్ల గౌతమ్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.. వీరిని ఆశీర్వదించి వార్డ్ ప్రజలు ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని వార్డు ప్రజలకు గెలుపు దశలో ముందంజులో ఉన్నామని వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భారత్,వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి,గుండగని నరేష్ గౌడ్,కాసారపు రమేష్,గంధసిరి రవి,గంధసిరి లింగమూర్తి,ఉప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పన ఆశయాలు సాధిద్దాం:జాజిరి శ్రీనివాస్(సీపీఎం జిల్లా కమిటి సభ్యులు)



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07(తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి మండల పరిధిలోని తాళ్లమడలో జరిగిన సిపిఎం సీనియర్ నాయకులు బొప్పన సత్యనారాయణ 12వ, వర్ధంతి సభ శనివారం అయినంపూడి సనందరావు అధ్యక్షతన జరిగింది. బొప్పన సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ బొప్పన సత్యనారాయణ సత్తుపల్లి ప్రాంతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, రైతాంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించే వారన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు ఈనెల 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. యజమాన్యాలకు కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను అందరు వ్యతిరేకించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా విబిజి రాంజీ పథకం తీసుకొచ్చారని దీనివలన వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పని హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. పైగా రాష్ట్రాలపై భారం వేసే విధంగా రాష్ట్రాలు వాటా పది శాతం నుండి 40 శాతం పెంచారని చెప్పారు. కార్పొరేట్ కంపెనీల అనుకూల కేంద్ర విత్తన చట్టం, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికాతో, యూరోపియన్ యూనియన్ లతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందాల వలన మన దేశ వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ మండల సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి, తాళ్లమడ గ్రామ సర్పంచ్ వంశీ, ఓబిళ్ళనేని రామారావు, తడికమళ్ల రామకృష్ణ, బొప్పన శ్రీలక్ష్మి, సాదు పున్నమయ్య, కొలికపోగు జగపతిరావు, దాట్ల రాంబాబు, బెజవాడ రాము, జానపాటి అశోక్, రమాదేవి, గ్రామ రైతులు తిరుమలరావు, మధు, కిషోర్, సత్యనారాయణ, జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో గులాబీ దండు జోరు

### 27వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గండ్ర జ్యోతి



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 27వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం కొనసాగుతోంది.ఈ ప్రచారంలో భాగంగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాసాల ఈశ్వరమ్మకు మద్దతుగా ఇంటింటా వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన బిఆర్ఎస్ పార్టీనే మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.బిఆర్ఎస్ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని, పట్టణాభివృద్ధిలో భూపాలపల్లికి విశేష ప్రాధాన్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆమె తెలిపారు. మున్సిపల్ స్థాయిలోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 27వ వార్డు ప్రచార ఇంచార్జీలు, గోరి కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, టౌన్ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, సర్పంచ్ నిమ్మల శంకర్, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సుధనబోయిన సుమన్,జగ్గయపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బోయిన తిరుపతి, వైనాల నాగరాజు, భూపాలపల్లి టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో పైథాన్ వర్క్ షాప్"






సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అన్నీ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థినీ,విద్యార్థులకు పైథాన్ పై వర్క్ షాప్ ఈ నెల 05 వ తేదీన ప్రారంభం అయింది.ఈ వర్కుషాప్ కు ట్రైనర్ గా డాక్టర్ షేక్ రసూల్ అసోసియేట్ ప్రొఫెసర్ ఈసిఈ విభాగం సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాల సికింద్రాబాద్,డాక్టర్ కె విజయ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈసిఈ విభాగం),డాక్టర్ యస్ రాజ్ కుమార్(అసిస్టెంట్ ప్రొఫెసర్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అమృత విశ్వవిద్యాపీఠం అమరావతి),మిస్టర్ తాటికొండ నాగసాయి (స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అమృత విశ్వ విద్యాపీఠం అమరావతి) వ్యవరిస్తున్నారు.వీరి ద్వారా గత 3రోజుల నుంచి నిర్వహించిన పైథాన్ వర్క్షాప్ నేటితో ముగిసింది. ఈ పైథాన్ వర్క్షాప్ వల్ల ఇంజనీరింగ్ బ్రాంచీ విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు అర్హత సాధించటానికి మరియు మంచి నాలెడ్జ్ సంపాదించి ప్రభుత్వ మరియు కార్పొరేట్ సంస్థల్లో కొలువులు సాధించదానికి ఉపయోగపడుతుంది. ఉద్యోగం చేయడానికి కావలసిన నైపుణ్యం కోసం ఈ పైథాన్ వర్క్షాప్ అని ట్రైనర్లు తెలిపారు.కళాశాల సెక్రటరీడకరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మీ నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఇది సమయం. పైథాన్ టెక్నాలజీ రోజు రోజుకీ వివిధ రంగాల్లో విస్తరిస్తోంది. విద్యార్థులు మార్కులు సాధించటం ప్రామాణికంతో పాటు తరగతి గదుల్లో కూడా నేర్చుకున్న అంశాలకు క్షేత్రస్థాయిలో చేసే ఉద్యోగం సమర్థవంతంగా చేయగలగాలి.తాను నేర్చుకున్న పాఠ్యఅంశాలపై పట్టు సాధించి తమ నైపుణ్యాలకు పదును పెట్టి ఎటువంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ విజయం సాధించి తమ ఉద్యోగరంగంలో ముందడుగుతో ముందుకు సాగాలనే లక్ష్యంతో ఇటువంటి పైథాన్ వర్క్ షాప్ కార్యక్రమం ద్వారా ఉద్యోగశీపై స్కిల్స్ పెంచుకున్నే అవగాహన పెరుగుతుందన్నారు.మిళితం చేయటం ద్వారా నైపుణ్యం పెంపొందుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ పైథాన్ అనేది ఒక కంప్యూటర్ భాష. ఇది ఒక బహుళ ప్రయోజనకరమైన ఉన్నత స్థాయి (హై లెవెల్ ప్రోగ్రామింగ్)భాష.(పైథాన్ కార్యక్రమ భాష)ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థినీ,విద్యార్థులకు ఈ శిక్షణ ద్వారా ప్రోగ్రామింగ్ స్కిల్స్ పెంపొందుతాయని సాఫ్ట్వేర్ మీద మంచి అవగాహన కలిగి ఉండటంతోపాటు దానిని ఎలా ఉపయోగించాలో కూడా తెలపడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు పెంపుదల చేపట్టడం జరిగిందని విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు కావాల్సిన నైపుణ్యం ఇటువంటి పైథాన్ వర్క్షాప్ లో ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం వారు ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థినీ,విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతో పాటు వైజ్ఞానిక, సృజనాత్మకత ప్రతిభను వెలికి తీస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్య ఉత్తీర్ణత మీ జీవితానికి గొప్ప మలుపు అన్నారు. పైథాన్ వర్కుషాప్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తోందని చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు హెటేరో గ్రూప్ అఫ్ కంపెనీస్ అధినేత మరియు సాయిస్ఫూర్తి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ చైర్మన్ డాక్టర్ బండి.పార్ధసారథిరెడ్డి వర్చువల్ లో విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో:కళాశాల ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతుల విభాగాధిపతి మరియు సైన్స్ ఢ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్,కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సి.ఎస్.ఈ) విభాగం ఫ్యాకల్టీ మెంబర్స్, కళాశాల సైన్స్ ఢ హ్యుమానిటీస్ విభాగం ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పకడ్బందీ పర్యవేక్షణ

### 27 లోకేషన్లలో 30 మంది సూక్ష్మ పరిశీలకుల నియామకం






తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించేందుకు 27 లోకేషన్లలో 30 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సూక్ష్మ పరిశీలకులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పడంలో సూక్ష్మ పరిశీలకులు కీలక పాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ ప్రక్రియ మొత్తం సక్రమంగా జరుగుతోందో లేదో నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత సూక్ష్మ పరిశీలకులదేనని తెలిపారు.పోలింగ్ రోజున ఓటింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని కేటాయించిన లోకేషన్లలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఏవైనా అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలు లేదా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూక్ష్మ పరిశీలకులను కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా ప్రతి చర్య ఉండాలని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జోనా,సంబంధిత అధికారులు, సూక్ష్మ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులపై పిఓలు, ఏపిఓలకు అవగాహన

### సమావేశానికి హాజరైన అదనకు జిల్లా కలెక్టర్ విజయలక్ష్మి





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పిఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపిఓలు) కు సంబంధించిన రెండో విడత శిక్షణ కార్యక్రమం శనివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి హాజరై అధికారులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత పిఓలు,ఏపిఓలదేనని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఎదురయ్యే వివిధ పరిస్థితులు,ఓటింగ్ యంత్రాల నిర్వహణ విధానం, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల నిబంధనలపై అధికారులకు విస్తృత అవగాహన కల్పించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా పోలింగ్ నిర్వహించాలని, చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 98 ను రద్దు చేయండి


### కంసల్ తండా గ్రామం ముంపు నుండి కాపాడండి

### తండా గిరిజనుల గ్రామస్తుల గోడు



తెలుగు గళం న్యూస్, గార్ల / ఫిబ్రవరి 07, మహబూబాబాద్ జిల్లా: మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా శాంక్షన్ చేసిన జీవో 98 రద్దు పరిచి, గార్ల మండలంలోని కంసల్ తండా, గ్రామాన్ని, గ్రామస్తులను, రక్షించాలని, మున్నేరు జలసాధన కమిటీ కో కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గార్ల మండలం కంసల్ తండా గ్రామంలో జరిగిన సభలో మున్నేరు పాలేరు లింకు కెనాల్ జలసాధన కమిటీ కన్వీనర్ గంగావతు లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కంసల్ తండా గ్రామానికి ఒకపక్క సీతారాం పేస్ టూ, మరోపక్క ఆర్ అండ్ బి రోడ్డు, అండ్ బ్రిడ్జి, అడ్డంగా రైల్వే లైన్, మరోపక్క పాలేరు లింక్ కెనాల్, ప్రాజెక్టు వలన భవిష్యత్తులో ఈ గ్రామం మొత్తం మునిగిపోయే ప్రమాదం ఉందని, ఏజెన్సీ ఏరియాలో ఈ జీవో వర్తించదని గార్ల మండలాన్ని ఎడారిగా ప్రాంతంగా మార్చ వద్దని 98, రద్దు అయ్యేవరకు దశల వారి ఉద్యమాలు ఉదృతం చేస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే గమనించి అట్టి 98 జీవోను రద్దు పరచాలని పాల్గొన్న నాయకులు లాయర్ విశ్వ, వాంకుడోత్ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ రమేష్, గిన్నారపు మురళి, తారక రామారావు, తదితరులు పాల్గొని లింకు కెనాల్ ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జలసాధన కమిటీ ఉద్యమ నాయకులు ఎంపీటీసీ రమేష్, అలవాల సత్యవతి, తీర్ల పురం రమేష్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ ఈశ్వర్ లింగం, వంగూరి వెంకటేశ్వర్లు, మద్రిగూడెం చంటి,తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సత్తుపల్లి 15 వ వార్డులో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థి చంటి"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి07(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి పట్టణంలోని 15 వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అక్షింతల వెంకటరామయ్య(చంటి) ప్రచారంలో తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు.ఈ వార్డులో స్థానికంగా ఉంటూ పేద ప్రజలలో ఒకడిగా మెలుగుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా చంటి మంచి పేరు తెచ్చుకున్నారు. కిరోసిన్ హాకర్ గా ప్రజలకు నాటి నుంచి సుపరిచితం.ఆర్థిక శక్తి లేకున్నా ఆశయం కలిగిన వ్యక్తిగా బరిలో ఉన్నానని తన గుర్తు కారు సీరియల్ నెంబర్ 01 పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తనను గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తానని,సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూస్తానని ఓటర్లకు స్పష్టమైన హామీ ఇస్తున్నారు.ఆయనతో పాటు వేంసూరు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు,పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ అడవిమల్లేల గ్రామ ఉప సర్పంచ్ మండడపు అశోక్ లాంటి రాజకీయ మెళకువలు తెలిసిన నిష్ణాతులు క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధుడు కు ఘనంగా సమానం



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 07, ఖమ్మం జిల్లా : ఖమ్మం కార్పొరేషన్ 48.వ డివిజన్లో సారథి నగర్ నివాసం ఉంటున్న సీనియర్ కాంగ్రెస్ వాది ఖమ్మం జిల్లాలో అన్ని పార్టీల సీనియర్ నాయకులతో కూడా సంబంధాలు కలిగి ఉన్న స్వతంత్ర సమరయోధుడు పల్లపు భూమయ్య 119 సంవత్సరాలు జన్మదిన జరుపుకుంటున్న పల్లపు భూమయ్య శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన పల్లపు భూమయ్య ఈరోజు ఘనంగా సన్మానించిన 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ రజ్జి 48వ డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ, ఆలే సాయికిరణ్, కుమారులు పల్లపు శ్రీనివాసరావు, పల్లపు మోహన్ రావు, పల్లపు అశోక్ చక్రవర్తి, నాయకులు సింగం అంజయ్య కళాందర్, మన్నె ఉపేందర్, పిట్టల అనురాధ, కృష్ణయ్య, మస్తాన్, దాచేపల్లి మల్లయ్య, ఎం రామకృష్ణ, షేక్ హిమం భాష, ఎస్ కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకే మా ఓటు:1వ వార్డులో తాటికొండ మధు ప్రచారం జోరు





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 1వ వార్డు అభ్యర్థి తాటికొండ మధు ప్రచారంలో దూసుకెళ్తున్నారు.ఆయనకు మద్దతుగా మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, నాయకుడు చింతకుంట్ల జగన్ రెడ్డి కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలుసుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా పలువురు ఓటర్లు స్పందిస్తూ సంక్షేమ పథకాల వల్ల తమకు లబ్ధి చేకూరిందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, పింఛన్లు వంటి పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా కారు గుర్తుకే ఓటు వేస్తామని స్పష్టం చేశారు. "ఎవరు వచ్చినా మా ఓటు కారు గుర్తుకే" అంటూ ప్రజలు ఉత్సాహంగా చెప్పడం ప్రచారంలో హర్షాతిరేక వాతావరణాన్ని తీసుకొచ్చింది.ఈ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాటికొండ మధు విజయం ఖాయం అంటూ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మన బిడ్డల కోసం తన బిడ్డల భవిష్యత్తు ఆలోచించని త్యాగధని మాత రమాబాయి





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 07, ఖమ్మం జిల్లా: మన బిడ్డల కోసం తన బిడ్డల భవిష్యత్తును ఆలోచించని త్యాగ ధని మాత రమాబాయి అని పలువురు వక్తలు కొనియాడారు. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అవసమని గుర్తించి , నిరంతరం శ్రమించిన రమాబాయి కారణంగానే మనకు భారత రాజ్యాంగం రచించే అవకాశం అంబేద్కర్ కు లభించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక వైయస్సార్ కాలనీ లో జయంతి కార్యక్రమాన్ని వీర నారీమణుల ఆశయ సాధన సమితి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి అధ్యక్షతన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగాలు చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. వీర వనిత రమాబాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా

వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ జీవితం లో ఎన్నో కష్టాలు వచ్చిన వాటిని ఎదుర్కొంటూ తన భర్త అంబేద్కర్ ఆశయ సాధనకు తన బ్రతుకంతా దారపోసిన వీర నారీ మణి మాత రమాబాయి అని కొని యాడారు. తన పిల్లలు మృతి చెందిన అణగారిన వర్గాల బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించిన మాత రమాబాయి అని తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ పేద నిమ్న వర్గానికి చెందిన రమాబాయి వారి సంక్షేమం, అభివృధి గురించి తపన పడ్డారని, తన భర్త అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడానికి ఆమే చేసిన త్యాగాలు, తన పిల్లలు చని పోయిన తన కార్య దీక్ష ను విరమించని ధీర వనిత రమాబాయి అని కొని యాడారు.సామాజిక వేత్త మీగడ రామారావు మాట్లాడుతూ మాత రమాబాయి జీవితం మహిళా మణుల కు ఆదర్శం, స్ఫూర్తి దాయకం...తన లక్ష్య సాధన లో అనేక కష్టాలు వచ్చిన భరించి, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తద్వారా భారత రాజ్యాంగాన్ని అందించిన వీరనారి మాత రమాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి షరీఫా బేగం , ఆఫీస్ ఇంచార్జి



కృష్ణవేణి , అధికార ప్రతినిధి సరోజని , గౌరవ సలహా దారులు కొత్త పల్లి పుష్ప, శ్రీదేవి,

సభ్యులు విజయ, లక్ష్మి, స్వాతి, నాగమణి, శ్రీదేవి, వర లక్ష్మీ, ఉషా, రమ్య, కుమారి, ప్రమీల, లత , జాన్సీ,

క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ పుల్లూరి నాగయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు యలమందల జగదీష్ , ఆటో యూనియన్ అధ్యక్షులు పండు, అంబేద్కర్ సంఘం నాయకులు రాము, బహుజన సంఘం నాయ కులు గాంధీ, నకరికంటి సంజీవరావు, విజయ్, అర్జునరావు, శ్రీనివాస చారి, రామ్మూర్తి, వజినపల్లి రామారావు, అఖిల్, వీరన్న నాయక్ , సురభి నాయక్,వెంకటేశ్వర్లు, పాష , హరినాయక్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరికీ మాత రమాబాయి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకం

### తెలంగాణ వీరనారి మహిళా సంఘం అధ్యక్షురాలు పి.ఆర్.దేవి



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 07, ఖమ్మం జిల్లా : తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి వరద లలిత అధ్యక్షత వహించారు . తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జీవితాన్ని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . తను పిడకలు తయారుచేసి అమ్మి పిల్లల్ని పోషించుకుంది . ఈనాడు సమాజంలో ఉన్న మహిళలందరికీ తన జీవితం స్ఫూర్తిదాయకం నిలిచిందన్నారు . ఇప్పటివరకు మనం అంబేద్కర్ ని మాత్రమే చూశాము కానీ అంతటి శక్తిగా తయారవడానికి భర్తకి తను ఇచ్చిన ప్రోత్సాహం ఎంతో గొప్పది అన్నారు . ఇప్పటివరకు ఎవ్వరూ ఆమె చరిత్రను బయటికి తీసుకురాలేదు . తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆమె జీవిత చరిత్రపై పుస్తకాలను ముద్రించి అందరికీ తెలియజేసే పనిలో

## రాష్ట్రంలో స్టైలీష్ దొంగ: పగలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం.. రాత్రిళ్లు చోరీలు..!





ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): విశాఖ కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మహేశ్ అలియాస్ సన్నీరాత్రి అయితే దొంగతనాలకు పాల్పడ్డారు. పగలంతా ఎంత సిన్సియర్‌గా ఉద్యోగం చేస్తారో రాత్రి అయితే చాలు ముసుగు దొంగగా మారిపోతారు. చేతిలో ఐరన్ రాడ్డు, నెత్తికి టోపీ, ముఖానికి మాస్కు ధరించి గుట్టు చప్పుడు కాకుండా ఇళ్లలో చోరీలు పాల్పడతారు. ఆ డబ్బులతో విలాసంగా గడుపుతారు. ఇలా రాష్ట్రంలో మహేశ్‌పై 32 చోరీ కేసులున్నాయి. ఓ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలలపాటు శిక్ష కూడా అనుభవించారు. 15 ఏళ్ల వయసులోనే నాలుగు ఉన్నాయి. జువైనల్ హోమ్ నుంచి విడుదల అయిన తర్వాత కూడా చోరీలకు పాల్పడ్డారు. కాకినాడ, సర్పవరం, రామచంద్రాపురం, ఇంద్రాల, పాలెం రాజమండ్రి పోలీస్ స్టేషన్లపై మహేశ్‌పై కేసులున్నాయి. రాష్ట్రంలో దొంతనాలు చేయడం హైదరాబాద్‌లో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. ఎట్టకేలకు మహేశ్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 699 గ్రాముల బంగారం, 3 కేజీలకు పైగానే వెండి, బీఎమ్ డబ్ల్యూ కారు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాను

### గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచిగా సేవ చేశాను

### ప్రచారంలో దూసుకుపోతున్న బి.ఆర్.ఎస్. పార్టీ.ఐదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పురం రాజమణి





తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి 7 మహబూబాద్ జిల్లా: కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన పురం రాజమణి రమేష్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు పురం రాజమణి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు 5వ వార్డులో మా వెంటే ఉన్నారు గతంలో ఐదు సంవత్సరాలుగా సర్పంచిగా సేవ చేసినాను అనుభవం ఉంది నేను ఎన్నో మంచి పనులు చేశాను. అవకాశం ఇవ్వండి కేసముద్రం మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో తీసుకువెళ్తాను. అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తాను.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్పి మోసం చేశారు రైతులకు యూరియా సకాలంలో అందడం లేదు రైతన్నలు ఇబ్బందులు గురవుతున్నారు. ఉచిత హామీ పథకాలని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్. రైతన్నలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 24 గంటల ఉచిత కరెంటు అందించారు సమయానికి రైతుబంధు వేశారు యూరియా సరిపడా ఉండేది ఏనాడు రైతులను ఇబ్బంది పెట్టలేదు ఐదవ వార్డు ప్రజల తో పాటు మొత్తం మీద కేసముద్రం ప్రజలు 16 వార్డులకు 16 వార్డులు బి.ఆర్.ఎస్. పార్టీ కైవసం చేసుకోబోతుంది. 11 వ తారీకు బుధవారం జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## అంబటి రాంబాబుపై ఏపీ వ్యాప్తంగా 36 కేసులు



ఏపీ న్యూస్, 07 ఫిబ్రవరి ( తెలుగు గళం న్యూస్): మాజీ మంత్రి అంబటి రాంబాబు పై రాష్ట్రవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అంబటి సీఎం చంద్రబాబును దూషించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయనపై టీడీపీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఆయనను అరెస్ట్ చేయగా రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు ఇప్పటి వరకు 36 కేసులు నమోదవ్వగా మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక అంబటి రాంబాబు అరెస్ట్‌ను వైసీపీ నేతలు, ఆయన కుటుంబ సభ్యులు ఖండిస్తున్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని ఈ దాడికి సూత్రదారి అంటూ ఆరోపిస్తున్నారు. అంబటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అంబటి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఇప్పటికే అంబటి రాంబాబు కోర్టులో క్వాష్ పిటిషన్లు వేస్తుండగా వరుస కేసులు నమోదవ్వడంతో కార్యకర్తలకు ఆందోళన కలిగిస్తోంది.

# సినిమా న్యూస్




## “అవకాశాలు రావాలంటే పక్కలోకి వెళ్లాల్సిందే”

సినిమా ఇండస్ట్రీలోని చీకటి నిజాలు సినిమాల్లో రాణించాలని, పెద్ద నటి కావాలని కలలు కంటూ వచ్చే అమ్మాయిలకు క్యాస్టింగ్ కౌచ్ అనేది ఒక పెద్ద శాపంగా మారింది. ఇప్పటికే చాలా మంది నటీమణులు తమకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టగా, తాజాగా మలయాళ నటి కని కుశృతి చెప్పిన విషయాలు అందరినీ షాక్‌కు గురిచేస్తున్నాయి. హీరోయిన్లను అవకాశాల పేరుతో ఎలా ట్రాప్ చేస్తారో, వారు ఎంత నీచానికి దిగజారుతారో ఆమె బయటపెట్టింది. కని కుశృతి అంటే మలయాళంలో మంచి గుర్తింపు ఉన్న నటి. 'బిర్యానీ' వంటి చిత్రాలతో అంతర్జాతీయ అవార్డులు కూడా అందుకుంది. మన తెలుగులో మహేష్ బాబు నటించిన 'స్పైడర్' సినిమాలో కూడా ఆమె ఒక కీలక పాత్రలో కనిపించి మెప్పించింది.

ఇంత ప్రతిభ ఉన్నప్పటికీ, ఆమెకు ఇండస్ట్రీలో లైంగిక వేధింపులు తప్పలేదు. అది తనకు చాలా బాధ కలిగించిందని చెప్తూ.. “నేను మంచి నటిని కావాలని ఇండస్ట్రీకి వచ్చాను. కానీ ఇక్కడ ప్రతిభ కంటే కమిట్‌మెంట్ ఇస్తేనే అవకాశాలు వస్తాయని అర్థమైంది. నాతో నేరుగా మాట్లాడటానికి భయపడే కొందరు మేకర్స్, ఏకంగా మా అమ్మ దగ్గరికి వెళ్లి అడిగేవారు. నీ కూతురు మాకు కమిట్‌మెంట్ ఇస్తేనే తనకి సినిమాలో ఛాన్స్ ఇస్తామని మొహం మీదే చెప్పేవారు” అని ఆవేదన వ్యక్తం చేసింది. మనస్థాపంతో సినిమాలకు బ్రేక్ ఇలాంటి వేధింపులు భరించలేక కని కుశృతి చాలా సార్లు సినిమాలకు దూరంగా ఉంది. నటిగా తనను తాను నిరూపించుకునే అవకాశం ఇవ్వకుండా, కేవలం శారీరక సుఖం కోసమే తనను చూస్తున్నారని ఆమె మనస్తాపం చెందింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోకపోవడంతో, ఇష్టం లేకపోయినా మళ్ళీ నటన వైపు రావాల్సి వచ్చిందని ఆమె కన్నీళ్లు పెట్టుకుంది. కని చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

## పక్కకి తప్పుకొండమ్మా

### సంక్రాంతి బరిలో పవన్ కళ్యాణ్ సినిమా..!





ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాల్లో బిజీగా ఉంటూనే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన సినీ అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల కాబోతుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రమోషన్లతో పాటు తన కొత్త ప్రాజెక్టుపై కూడా పవన్ దృష్టి పెట్టడంతో మెగా అభిమానుల్లో కొత్త జోష్ నింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, మార్చి నెలలోనే పవన్ కళ్యాణ్ మరో భారీ ప్రాజెక్టును ప్రారంభించనున్నారట. ప్రముఖ దర్శకుడు సురేందర్ రెడ్డితో పవన్ మొదటిసారి చేతులు కలుపుతున్న సంగతి తెలిసిందే.


ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాను మార్చి 19న ఉగాది సందర్భంగా గ్రాండ్‌గా ప్రారంభించబోతున్నారని టాక్. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు టాక్. ఈ సినిమా షెడ్యూల్స్ విషయంలో చిత్ర బృందం పక్కా ప్లానింగ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. పవన్ రాజకీయాలకు ఆటంకం కలగకుండా, వేగంగా షూటింగ్ పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా (2027)జనవరి 12న థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ మేకింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సురేందర్ రెడ్డి, పవన్‌ను సరికొత్త గ్యాంగ్‌స్టర్ లుక్‌లో ఎలా చూపిస్తారనేది ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## వేటకు సిద్ధమైన 'జననాయగన్'

### విడుదలపై వీడిన సస్పెన్స్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ కెరీర్‌లో 69వ చిత్రంగా, ఆయన చివరి సినిమాగా వస్తున్న 'జననాయగన్' కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లోకి వెళ్తున్న విజయ్ నుంచి వస్తున్న ఫుల్ లెంగ్త్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉంది. కానీ, సెన్సార్ బోర్డు అభ్యంతరాలు, కోర్టు కేసుల కారణంగా విడుదల వాయిదా పడింది. దాదాపు నెల రోజుల ఉత్కంఠ తర్వాత, మద్రాస్ హైకోర్టు క్లియరెన్స్‌తో వివాదాలన్నీ క్లియర్ కావడంతో.. ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది.

తాజా సమాచారం ప్రకారం, 'జననాయగన్' చిత్రాన్ని ఫిబ్రవరి 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యు/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే నటిస్తుండగా.. బాబీ డియోల్, మమిత బైజు, ప్రియమణి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. విజయ్ వెండితెరపై కనిపించే చివరి సినిమా కావడంతో, ఫిబ్రవరి 20న బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. బాక్సాఫీసు వద్ద విజయ్ వేటకు సిద్ధమయ్యాడని కామెంట్లు పెడుతున్నారు.





## రష్మిక బ్యాక్ టు బ్యాక్ మూవీస్

పాన్ ఇండియా స్టార్ రష్మిక మందన్న కెరీర్ ఇప్పుడు పీక్ స్టేజ్‌లో దూసుకుపోతోంది. వరుసగా భారీ ప్రాజెక్ట్‌లకు సైన్ చేస్తూ.. భారతీయ సినీ ఇండస్ట్రీలో తన క్రేజ్‌ను మరింత పెంచుకుంటున్నారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆమె నెక్స్ట్ లైనప్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

రష్మిక ఇటీవలే షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన 'కాక్‌టెయిల్ 2' మూవీ షూటింగ్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. ఈ సినిమా పూర్తయిన వెంటనే.. షాహిద్ కపూర్‌తో మరో రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు ఆమె సైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బధాయి హో', 'మైదాన్' వంటి విజయవంతమైన సినిమాలకు దర్శకత్వం వహించిన అమిత్ రవీంద్రనాథ్ శర్మ దర్శకత్వం వహించనున్నారు. క్లాసిక్ లవ్ స్టోరీగా తెరకెక్కనున్న ఈ సినిమాపై ఇప్పటికే బాలీవుడ్ వర్గాల్లో మంచి బజ్ ఏర్పడింది.

బాలీవుడ్‌తో పాటు సౌత్‌లో కూడా రష్మిక బిజీ షెడ్యూల్ కొనసాగుతోంది. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా సినిమా(AA22xA6)లో రష్మిక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. అంతేకాదు విజయ్ దేవరకొండ 'రణబాలి', లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా' వంటి చిత్రాల్లో కూడా రష్మిక నటిస్తున్నారు. ఈ సినిమాలు కూడా పాన్ ఇండియా లెవల్‌లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి రష్మిక కెరీర్ ఇప్పుడు ఫుల్ స్పీడ్‌లో సాగుతోంది. రాబోయే రోజుల్లో ఇంకెన్ని సర్ప్రైజ్ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు వస్తుందో చూడాలి.



Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.